# Official Spokesperson's response to media queries on the two Indian nationals missing in Kenya

October 24, 2022

# కెన్యాలో ఇద్దరు భారతీయులు తప్పిపోవడంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 24, 2022

**కెన్యాలో ఇద్దరు భారతీయులు తప్పిపోవడంపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

"కెన్యాలో తప్పిపోయిన ఇద్దరు భారతీయులు శ్రీ మహమ్మద్ జైద్ సమీ కిద్వాయ్ మరియు శ్రీ జుల్ఫికర్ అహ్మద్ ఖాన్ ఆచూకీ కొనుగొనేందుకు కెన్యా ప్రభుత్వంతో మేము నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాము.

ఈ సంఘటన విషయంలో మన వైపు నుండి తీవ్ర ఆందోళనను తెలియజేసేందుకు, నైరోబీలోని మన హై కమీషనర్ నమగ్యా ఖంపా ఈ రోజు అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ విలియం సమోయి రూటోను కలుసుకున్నారు అలాగే ఈ విషయంపై దర్యాప్తును వేగవంతం చేయాల్సిందిగా కోరారు.

ఈ విషయంలో మన ఆందోళనలను తెలియజేసేందుకు, న్యూఢిల్లీలోని కెన్యా హై కమీషనర్‌ను కూడా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పిలిపించడం జరిగింది.

కెన్యాలోని మన హై కమీషన్ ఈ ఇద్దరు భారతీయుల కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సహాయం అందిస్తున్నారు.

ఈ కేసును కెన్యా పోలీసులకు చెందిన అంతర్గత వ్యవహారాల యూనిట్ (ఐఏయూ) చురుగ్గా దర్యాప్తు చేస్తోంది. ఈ విషయంలో అనేక మందిని అదుపులోకి తీసుకున్న విషయం కూడా మా దృష్టికి వచ్చింది, వీరిలో కెన్యా పోలీసులకు సంబంధించి ఇటీవలే రద్దు చేయబడిన స్పెషల్ సర్వీస్ యూనిట్ అధికారులు కూడా ఉన్నారు.

అపహరణకు దారితీసిన నిర్దిష్ట పరిస్థితులు అలాగే తదుపరి సమాచారం అందుబాటులో లేకపోవడం చాలా ఆందోళన కలిగిస్తోంది. కేసు విచారణ సమగ్రంగా జరుగుతుందని మేము భావిస్తున్నాం.

ఈ కేసుకు సంబంధించిన అన్ని పరిణామాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తూనే ఉంది."

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 24, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.